హైదరాబాద్ వార్త





# పెట్టుబడి టోకరా

## తక్కువ పెట్టుబడి రెండింతల లాభం

## ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్

### రోజుకు వేలల్లో సంపాదించొచ్చు అంటూ బురిడీ

### అమాయకుల నుంచి లక్షల్లో దండుకుంటున్న కేటుగాళ్లు

### అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు

హైదరాబాద్, మే 21,ప్రభాతవార్త: ఫలానా కంపెనీలో పెట్టుబడులు పెడితే రెట్టింపు ఇస్తాం ఇంటూ మోసగాళ్లు రెచ్చిపోతున్నారు. లక్షలపెట్టుబడి పెడితే దాన్ని రెండింతలు చేస్తామని.. మాకంపెనీలు పెట్టుబడి పెడితే అధిక లాభాలు ఉంటాయని ఇలా ఒకొక్కరు ఒక్కోవిధంగా మోసాలకు పాల్పడుతున్నారు. ఈనేపథ్యంలో పోలీసులు పెట్టుబడుల పెట్టేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఏదేని సంస్థలో పెట్టుబడి పెట్టాలనుకున్నప్పుడు లేదా షేర్ల కొనుగోలులో క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని.. ఆ కంపెనీనిజంగా ఉందా.. సదరు ప్రకటన ఎవరిచ్చారో గమనించాలని తెలుపుతున్నారు. షేర్ మార్కెట్‌లో పెట్టబడులు రిస్క్‌తో కూడుకున్నవి కావున ఎవరూ మీకు ఊరికే లాభాలు ఇవ్వరని.. ప్రముఖ కంపెనీలలో ఫ్రాంచైజీలలో పెట్టుబడులు పెట్టేటప్పుడు ఒకటికి రెండు సార్లు అదినిజమైందా కాదా సరిచూసుకోవాలంటున్నారు. ముఖ్యంగా ఇటీవల తక్కువ వడ్డీలోన్‌లు ఇప్పించడం, ప్రభుత్వ ఉద్యోగాలు,పెట్టుబడి వంటిపేరుతో మోసాలు పేట్రేగుతన్నాయని వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

**ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో 500మందికి టోకరా..**

ఒకసారి ఇన్వెస్ట్ చేస్తే చాలు నాలుగు రెట్లు లాభాలు వస్తాయని నమ్మించి మోసాలకు పాల్పడ్డ క్రీటో కన్సల్టెన్సీ సంస్థపై సైబరాబాద్ ఎకనమిక్ అఫెన్సెస్ వింగ్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బిఎన్ సతీష్, వెంకట చలపతి అనే ఇద్ద వ్యక్తులు బెంగళూరు కేంద్రంలో 2015లో కన్సల్టెన్సీని ప్రారంభించారు. కొంత కాలం తర్వాత కడపకు చెందిన గడిరాజు రాజేంద్ర, పాశం వెంకట ప్రసాద్, జ్యోతి, గురు ప్రసాద్‌లతో కలిసి కెపిహెచ్‌బి కాలనీలోని మంజీరా ట్రినీ టీ మాల్‌లో కంపెనీ బ్రాంచ్ ప్రారంభిం చారు. ఎక్స్ కాయిన్ డిజిటల్ కరెన్సీ (క్రీటో కరెన్సీ)లో ఇన్వెస్ట్ చేస్తే నాలుగు రెట్లు లాభాలు పొందవచ్చు నని నమ్మించి ఎంతోమంది నుంచి డబ్బులు సేకరించారు. సిటికి చెందిన రాజేంద్ర ప్రసాద్ అనేవ్యక్తి తనకు తెలిసిన వారితో కలిసి రూ.65 లక్షల పెట్టుబడి పెట్టిం చాడు. ఆతర్వాత రాబడి రాకపోవ డంతో క్రీటో మెనేజ్‌మెంట్‌ను ఎన్నిసార్లు అడిగినా స్పందించలేదు. దీంతో అతను సైబరాబాద్ పోలీసులను ఆశ్రయించాడు. సైబరాబాద్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రాజేంద్ర ప్రసాద్, వెంకట ప్రసాద్,వెంకట చలపతిని అదుపులోకి తీసుకున్నారు. ప్రధాన నిందితుడు క్రీటో నిర్వాహకులు ఏపీ ,తెలంగాణకు చెంది న సుమారు 500మందితో దాదాపు 10కోట్ల వరకు పెట్టుబడులు పెట్టించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది.



**30లక్షలు పోగొట్టుకున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్..**

నగరానికి చెందిన ఇద్దరు వ్యక్తులను నుంచి సైబర్ నేరగాళ్ల భారీమొత్తంలో డబ్బులు కాజేశారు. సైబర్‌క్రైం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ..ఎస్సార్‌నగర్‌కు చెందిన శివ అనేయువకుడు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆలోచనతో ఆన్‌లైన్ బెట్టింగ్ వైపు మళ్లాడు. ఆన్‌లైన్ ద్వారా పరిచయమైన ఒవ్యక్తి చెప్పిన విధంగా వెగాస్11 బెట్టింగ్ అనే యాప్‌లో ఏడాదిన్నరగా బెట్టింగ్ చేస్తున్నాడు. బెట్టింగ్ నుంచి ఇన్వెస్ట్‌మెంట్ వైపు మళ్లించి అతడి నుంచి రూ.30లక్షలు కాజేశారు. అలాగే మలక్‌పేట్‌కు చెందిన యువతి స్టడీ టేబుల్ అమ్మేందుకు ఓఎల్‌ఎక్స్‌లో యాడ్ పోస్టు చేసింది. దీనిని చూసిన నేరగాడు స్టడీ టేబుల్ కొంటానని నమ్మించి క్యూఆర్ కోడ్‌లు పంపి పలు దఫాలుగా రూ.14లక్షలు స్వాహా చేశాడు. ఇలా ఇద్దరినుంచి సైబర్ నేరగాళ్ల మొత్తం రూ.44లలక్షలు కాజేశారు.

## నేత్రపర్వంగా ముగిసిన సమ్మోహన యువ నృత్యోత్సవాలు



యువనృత్యోత్సవంలో ఓ దృశ్యం


నాంపల్లి, మే 21 ప్రభాతవార్త : భారతీయ సంప్రదాయ నృత్యరీతుల సమ్మోహన యువనృత్యోత్సవాలు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో వైభవోపేతంగా ముగిసాయి. ఈనాటి ముగింపు ఉత్సవాల్లో భరతనాట్యం, కూచిపూడి, కథక్ తదితర నృత్యరూపాలను 45మంది నాట్యకళాకారులు నేత్రపర్వంగా ప్రదర్శించి ప్రేక్షకులను తన్మయుల్నిచేసి మంత్రముగ్ధులను కావించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆదాయపన్నుశాఖ కమిషనర్ జీవన్‌లాల్ లావుడ్యా నేటి పరిస్థితుల్లో భారతీయ శాస్త్రీయ కళల ప్రదర్శనకు సమ్మోహన ఆర్ట్స్ అకాడమీ మంచి వేదికను అందించడం ముదావహమన్నారు. భరతనాట్య గురువు డా. సరోజ వైద్యనాథన్ యువకళాకారులకు అద్భుతమైన వేదిక లభించడం వారి పూర్వజన్మ సుకృతమేనని అభిప్రాయపడ్డారు. ఈ అవకాశాన్ని కల్పించిన సంస్థ గురువు కిరణ్మయి బోనాల అభినందనీయురాలని కొనియాడారు. ఈ సందర్భంగా నవంబరులో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న గోల్కొండ డ్యాన్స్ ఫెస్టివల్ పోస్టర్‌ను అతిథులు జీవన్‌లాల్, డా. సరోజ, కిరణ్మయిలు ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో జాతీయ అంతర్జాతీయస్థాయి శాస్త్రీయ నృత్యకళాకారులు ప్రదర్శనలివ్వనున్నట్లు, గోల్కొండ నృత్యోత్సవం యావత్ తెలంగాణ రాష్ట్రానికే పేరుప్రఖ్యాతులు తెస్తాయని నిర్వాహకురాలు కిరణ్మయి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.కృష్ణ, సాయివెంకటేష్, బి.ఆర్.విక్రమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. చివరిగా నృత్యకళాకారులను ఘనంగా సత్కరించారు.

## చార్మినార్ వద్ద రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి



చార్మినార్ వద్ద రాజీవ్ గాంధీ వర్ధంతిలో పాల్గొన్న రాజీవ్‌గాంధీ సద్భావనాయాత్ర స్మార క సమితి అధ్యక్షులు జి.నిరంజన్,ప్రతినిధులు జి.కన్నయ్యలాల్, రాహుల్

చార్మినార్, మే 21 ప్రభాతవార్త : రాజీవ్ గాంధీ సద్భావనా యాత్ర స్మారక సమితి ఆధ్వర్యంలో ఆదివారం చార్మినార్ వద్ద మాజీ ప్రధానమంత్రి దివంగత రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి కార్యక్రమం జరిగింది.సమితి అధ్యక్షులు జి.నిరంజన్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురు వేసి రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు రాజీవ్‌గాంధీ ఆశయాలకై కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేసి రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు ఎన్నడు మరువలేమని తెలిపారు.పాతబస్తీకి చెందిన కాంగ్రెస్ నాయకులు జి.కన్నయ్యలాల్,పులిపాటి రాజేష్ కుమార్ (రాహుల్),ఓం ప్రకాష్ శర్మ,సయ్యద్ షా ముజాహిద్,అశోక్‌రెడ్డి, మూసాఖాసిం,జి.దినేష్,హైదర్‌అలీ, ముజీబుల్లా షరీఫ్,సయ్యద్ ఇక్బాల్,టి.చంద్రశేఖర్, మామిడి కృష్ణ,మీర్జా అస్కర్ అలీతో పాటు పలువురు నాయకులు మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్‌గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.



రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉడంగడ్డలో రాజీవ్‌గాంధీ వర్ధంతిలో పాల్గొన్న రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఏ.సదాలక్ష్మీ తదితరులు

## విద్యార్థులు సాంకేతిక విద్యను నేర్చుకునేలా చేసింది రాజీవ్ గాంధీయే

### టిపిసిసి ప్రధాన కార్యదర్శి నాగేశ్ మూదిరాజ్



రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న తెలంగాణ ప్రదేశ్‌కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నాగేశ్ మూదిరాజ్

చిక్కడపల్లి, మే 21 ప్రభాతవార్త: బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన సృష్టికర్త మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ అని తెలంగాణ ప్రదేశ్‌కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నాగేశ్ మూదిరాజ్ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు వద్ద మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. రాజీవ్ చిత్రపటా నికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి వై.శ్రీనివాస్, బాగ్‌లింగంపల్లి డివిజన్ పార్టీ అధ్యక్షుడు రాజు, ఓబీసీ కన్వీనర్ వరద రాజు, సీనియర్ నేత లక్ష్మణ్, ఓబీసీ కోఆర్డినేటర్ ఆనంద్‌మూదిరాజ్, ఓబీసీ నేత నాగసాయి, గ్రేటర్ యూత్ కాంగ్రెస్ నేత వల్లభ్‌రెడ్డి, ఎస్సీ సెల్ కన్వీనర్ శివ, ఉదయ్, పర్వతాలు, ఓబీసీ కోఆర్డినేటర్ రాములు, సీనియర్ కాంగ్రెస్ నేత హనుమంత్, ఓబీసీ వైస్‌చైర్మన్ చక్రవ్‌తో పాటు ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. నాగేశ్ మూదిరాజ్ మాట్లాడుతూ 1984లో ఇందిరాగాంధీ హత్యానంతరం ప్రత్యేకమైన పరిస్థితుల్లో అత్యంత పిన్న వయస్సులో ప్రధానిగా బాధ్యతలను స్వీకరించిన గొప్ప వ్యక్తి రాజీవే అని అన్నారు.

### కార్పొరేట్ మార్పులకు అనుగుణంగా

## సిలబస్‌లో మార్పులు రావాలి

### ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.లింబాద్రి



మాట్లాడుతున్న ప్రొ.లింబాద్రి చిత్రంలో చెన్నప్ప,అప్పారావు

తార్నాక, మే 21 ప్రభాతవార్త: కార్పొరేట్ ప్రపంచంలో మార్పులకు అనుగుణంగా సిలబస్‌లో మార్పులు రావాల్సిన అవసరం ఉందని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.లింబాద్రి పేర్కొన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ వాణిజ్య విభాగం ఆద్వర్యంలో ఇండస్ట్రీ అకాడమియా మీట్..23 సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ప్రొ.లింబాద్రి మాట్లాడుతూ విద్యార్థి కేంద్రీకృతీమైన సిలబస్‌ను అభివృద్ధి చేయాలని పరిశ్రమ మార్పులు తీసుకురావల్సిన అవశ్యకత గురించి మాట్లాడారు. అనంతరం డిపార్ట్‌మెంట్ హెడ్ సీనియర్ ప్రొ.చెన్నప్ప మాట్లాడుతూ పరిశ్రమ విద్యాసంస్థలు కలిసి రావాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను రూపిందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీబీఓఎస్ ప్రొ. వి.అప్పారావు మాట్లాడుతూ బికాం, ఎంకాంలో మార్పులు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగం అధిపతి సీనియర్ ప్రొ.వి. అప్పారావు, ప్రొ.ఎం.గంగాధర్, సీఎంఏ విజయ్ క్రియన్ అగస్త్య, సిఏ దెప్పక్ లడ్డా, సీఏ శంకర్ నారాయణ, సీఎస్ అహలధరావు, ప్రొ.ఐ శేఖర్, ప్రొ. జి.నరేష్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## గ్యాస్ లీకై ఇద్దరికి గాయాలు

నాచారం, మే 21 ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు గ్యాస్ లీకై ఇద్దరికి మంటలంటుకొని గాయాలైన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ రమేష్ కథనం ప్రకారం. జార్ఖండ్ ప్రాంతానికి చెందిన గులాబ్ సురి(30), శంకర్ సురి(22)లు నాలుగు సంవత్సరాల క్రితం ఉపాదికోసం నగరానికి వచ్చారు. మేడిపల్లి ప్రాంతానికి చెందిన సుధాకర్ వద్ద జేసీబీ డ్రైవర్‌గా పనిచేస్తూ నెల క్రితం నుంచి రామంతాపూర్‌లోని వాసవినగర్‌లో వాసముంటున్నారు. ఇదిలా ఉండగా వీరి గదిలో నుంచి ఉదయం 6.30 ప్రాంతంలో వంట గ్యాస్ సిలిండర్ వాసన రావడంతో స్థానికులు గ్రహించి గ్యాస్ లీక్ అవుతుందని వెంటనే వారిని అలర్ట్ చేశారు. వారు నిద్రనుంచి మేల్కొని తులుపులు తెరిచి ఉంచారు. కొద్ది సేపటి తరువాత గ్యాస్ వెళ్లిపోయిందనుకొని గ్యాస్ స్టవ్‌ను వెలిగించారు. దీంతో అప్పటికే గదిలో ఉన్న గ్యాస్‌తో అకస్మాత్తుగా మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో వారిద్దరికి గాయాలయ్యాయి. దీంతో స్థానికులు 108 ద్వార అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకొని వారిద్దరిని ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## హీటెక్కిన నగరంపై వర్షం

హైదరాబాద్, మే 21,ప్రభాతవార్త: నగరంలో గత కొన్ని రోజులుగా భానుడి ప్రతాపానికి వాతావరణం హీటెక్కిస్తుంది. ఆదివారం ఉదయం, మధ్యాహ్నం వేడిగా ఉన్నప్పటికీ, ఆ తర్వాత పలు చోట్ల మబ్బులతో వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. కొద్దిసేపటికే నగరంలో పలు చోట్ల జల్లులు కురిశాయి. దీంతో వివిధ ప్రాంతాల్లో కురిసిన వర్షంతో ఎండాకాల పరిస్థితుల నుంచి స్థానికులకు కొంత ఉపశమనం లభించింది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం సూచన మేరకు రాబోయే రెండు రోజులు నగరంలో వర్షాలు కురిసే అవకాశం ఉంది. కాగా..పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. కొండాపూర్, మాదాపూర్, హైటెక్‌సిటీ, షేక్‌పేట, గచ్చిబౌలి, ఖాజాగూడ, రాయదుర్గం, బంజారాహిల్స్, జూబ్లిహిల్స్, అమీర్‌పేట్, కొంపల్లి పరిసర ప్రాంతాల్లో వర్షం కురిసింది.

## సమాజ నిర్మాణంలో శిశుమందిరాల కృషి అమోఘం

### లోక్‌సత్తా వ్యవస్థాపకులు జయ ప్రకాశ్ నారాయణ



సరస్వతీ విద్యాపీఠంలో జరిగిన ఆచార్యుల ప్రశిక్షణ వర్గ ముగింపు వేడుకల్లో పాల్గొన్న లోక్‌సత్తా వ్యవస్థాపకులు జయప్రకాశ్ నారాయణ

నార్సింగి, మే 21 ప్రభాతవార్త : మెరుగైన సమాజ నిర్మాణంలో శ్రీ సర్వసతీ శిశుమందిరాలలో జరుగుతున్న కృషి అమోఘమని, ఇక్కడ అందిస్తున్న విద్యాబోధన కీలక పాత్ర పోషిస్తుందని లోక్‌సత్తా వ్యవస్థాపకులు జయప్రకాశ్ నారాయణ పేర్కొన్నారు. ఆదివారం బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో ఉన్న శ్రీ సరస్వతీ విద్యాపీఠంలో జరిగిన ఆచార్యుల ప్రశిక్షణా వర్గ ముగింపు వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్యులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఘోష్ వాయిద్యం ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం జయ ప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ ఇంత మంది ఆచార్యులను ఒకేచోట చూడడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. శిశు మందిరాలలో క్రమశిక్షణ, దేశభక్తి, పెద్దల పట్ల గౌరవభావం, సామాజిక బాధ్యత వంటి అంశాలను భావి భారత పౌరులకు నేర్పిస్తున్న తీరు అమోఘమన్నారు. ఇక్కడ అందిస్తున్న విద్యా విధానం చాలా బాగుందన్నారు. 75.ఏళ్ల స్వాతంత్ర్యం తరువాత కూడా మనదేశంలో అందరికి విద్య అందకపోవడం బాధాకరమైన విషయమన్నారు. నూతన విద్యా వ్యవస్థను అన్ని పాఠశాలలు అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. పాఠశాలలు ఆంగ్లం మోజులో పడి అమ్మ భాష అయిన తెలుగును బోధించడం మరువవద్దని సూచించారు. శిశుమందిరాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు ఆట,పాటలు, సామాజిక అంశాలలో సైతం విద్యార్థులకు అవకాశం కల్పిస్తూ వారి సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి పెద్దపీఠ వేస్తున్న తీరు నన్ను ఆకట్టుకుందన్నారు. ప్రతీ వ్యక్తి జీవితంలో, దేశ నిర్మాణంలో విద్యార్థి దశ చాలా కీలకమైందన్నారు. అనంతరం విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా మంత్రి లింగం సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఏటా ఆచార్యులకు శిక్షా వర్గలు ఏర్పాటు చేసి అధునాతన అంశాలపై, నాణ్యమైన విద్యా బోధనపై మెళకువలు నేర్పిస్తున్నామని తెలిపారు. 175.పాఠశాలలకు చెందిన 325.మంది ఆచార్యులకి 21.రోజుల పాటు శిక్షణ ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో మణిపూర్ సెంట్రల్ వర్సిటీ విసి తిరుపతిరావ్, ప్రాంత కార్యదర్శి సీతారాములు, వాసిరెడ్డి వినోద్‌కుమార్, ధనుంజయ్ పాల్గొన్నారు.

## నేరెడ్‌మెట్ బ్యాంకు కాలనీలో చోరీ

### రెండు తులాల బంగారం, నగదు అపహరణ

నేరెడ్‌మెట్, మే 21 ప్రభాతవార్త : నేరెడ్‌మెట్ పోలీసుస్టేషన్ పరిధిలో బ్యాంకు కాలనీలో శనివారం రాత్రి చోరీ జరిగింది. పోలీసు స్టేషన్ పరిధిలోని బ్యాంకు కాలనీలో నివాసముండే అకారపు మారతమ్మ రాత్రి తన ఇంటికి తాళం వేసి పక్కింటి వారి ఇంట్లో నిద్రపోయి మరుసటి రోజు ఉదయాన్నే వచ్చి చూడగా ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లోని బీరువాలో రెండు తులాల బంగారంతో పాటు కొంత నగదును దోచుకెళ్ళినట్లు తెలిపింది. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## జూన్ 1 నుంచి వేంకటేశ్వరస్వామి చతుర్దశ వార్షిక అధ్యయన బ్రహ్మోత్సవాలు

నాంపల్లి, మే 21 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో గాంధీనగర్ ఎస్‌బిహెచ్ కాలనీ వద్దనున్న అతిప్రాచీన శ్రీ సంగమేశ్వరస్వామి, శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఈ నెల 28 ఆదివారం నుండి జూన్ 1 గురువారం వరకు 5 రోజులపాటు శ్రీ వేంకటేశ్వరస్వామి వారి చతుర్దశ వార్షిక అధ్యయన బ్రహ్మోత్సవాలు అతి వైభవంగా జరుపనున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పి.లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ బ్రహ్మోత్సవ నిత్యనిధి కైంకర్యములు 28 నుండి 1వ తేదీవరకు ప్రతీరోజూ ఉదయం 6గంటలకు సుప్రభాతం; 7గంటలకు ఆరాధన; 8గంటలకు బాల భోగము; 9 నుండి 11.30గంటల వరకు పూజా కైంకర్యాలు, నిత్య పూర్ణాహుతి, నివేదన, బలిహరణము, చాత్మర తీర్థగోష్టి; సాయంత్రం 5.30లకు విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణము; రాత్రి 7 నుండి 8గంటల వరకు పూజా కైంకర్యాలు; 8గంటలకు నిత్య పూర్ణాహుతి, నివేదన, బలిహరణము, తీర్థగోష్టి తదితర పూజ్యాది కార్యక్రమాలు ఉంటాయని, భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి ఆయా పూజా కార్యక్రమాల్లో పాల్గొని, తీర్థప్రసాదాలు స్వీకరించి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఈఓ లక్ష్మారెడ్డి కోరారు.

## నటుడు చంద్రమోహన్‌కు వంశీ ఎన్.టి.ఆర్ పురస్కారం



రవీంద్రభారతి, మే 21 ప్రభాతవార్త : చలనచిత్రసీమలో ఎన్నో విభిన్న పాత్రలు వేయికిపైగా పోషించి ప్రజాదరణ పొందిన ప్రముఖ నటుడు చంద్రమోహన్‌కు విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు డా. ఎన్.టి.ఆర్ వంశీ పురస్కారం ఈ నెల 23 మంగళవారం బహూకరించనున్నట్లు వంశీ ఇంటర్నేషనల్ సంస్థ అధినేత శిరోమణి వంశీరామరాజు ఈరోజు మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిబిఐ విశ్రాంత అధికారి వి.వి.లక్ష్మీనారాయణ (జెడి లక్ష్మీనారాయణ) పాల్గొని విశిష్ట అతిథులు ప్రముఖ సినీదర్శకుడు రేలంగి నరసింహారావు, రచయిత్రి జలంధర, న్యూస్ ప్రెసెంటర్ దేశాయ్ శ్రీదేవి, డా. తెన్నేటి సుధ, ఎస్.శైలజ తదితరులతో కలిసి చంద్రమోహన్‌ను ఘనంగా సత్కరించి వంశీ ఎన్.టి.ఆర్ పురస్కారం ప్రదానం చేస్తారని, ఈ కార్యక్రమాన్ని యుట్యూబ్ ఛానల్‌లో ప్రత్యక్షంగా వీక్షించవచ్చునని రామరాజు పేర్కొన్నారు.

## సమాజంలోని ప్రతివ్యక్తి భక్తి మార్గంలో నడవాలి



కార్యక్రమంలో పాల్గొన్న పంకజ్ కుమార్ అగర్వాల్

చార్మినార్, మే 21 ప్రభాతవార్త : సమాజంలోని ప్రతీ వ్యక్తి భక్తి మార్గంలో నడవాలని కుంభమేళ అగ్రవాల్ బంధు అధ్యక్షులు పంకజ్ కుమార్ అగర్వాల్ అన్నారు.రికాబ్‌గంజ్‌లోని బందార్‌చౌక్ వద్ద భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అరూప్ కుమార్ అగర్వాల్,రాజ్‌కమల్ భట్టడ్,సునీల్,శివరాం,రాజేష్ శర్మలు పాల్గొన్నారు.

## పోస్టు కార్డు ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం



చిన్న కమేళాలో పోస్టుకార్డు సంతకాల సేకరణలో పాల్గొన్న దృశ్యం

తిరుమలగిరి, మే 21 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డును జిహెచ్ఎంసిలో విలీనం చేయుటకై పోస్టు కార్డు ఉద్యమం చేపట్టామని వికాస్ మంచ్ అధ్య క్షులు గద్దం ఏబేలు అన్నారు. ఆదివారం కంటోన్మెంట్ బోర్డు 7వ వార్డు పరిధి చిన్న కమేళాలో బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు నాగినేని సరిత ఆధ్వర్యంలో పోస్టు కార్డుల సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వికాస్ మంచ్ అధ్యక్షులు గద్దం ఏబేలు,ప్రధాన కార్యదర్శి సంకి రవిందర్‌లు పాల్గొని పోస్టు కార్డుల ఉద్యమానికి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటోన్మెంట్‌ను జిహెచ్ఎంసీలో విలీనం చేయుటకై 6వ విడత పోస్టుకార్డు ఉద్యమాన్ని చేపట్టామన్నారు. ఈ ఉద్యమానికి కంటోన్మెం ట్ పరిధిలోని అన్ని కాలనీల ప్రజలు చేయూతనందించి ఉద్యమానికి సహకరించాలని వారు కోరారు. ఈ సంతకాల సేకరణలో బస్తీ వాసులతో పాటు యువత పెద్ద ఎత్తున తరలివచ్చి సంతకాల సేకరణలో భాగస్వాములైనారని అన్నారు. కంటోన్మెంట్‌లో నెల కొన్న సమస్యలు పరిష్కారం కావాలంటే జిహెచ్ఎంసీలో విలీనం చేస్తేనే సమస్య లకు పరిష్కార మార్గం లభిస్తుందని వారు తెలిపారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రభుగుప్త, ఎండి.ఫసీ, అరుణ్ యాదవ్‌లతో పాటు స్థానికులు రాజేంద్ర ప్రసాద్, జయ్‌ప్రకాశ్, మహేశ్,రాజు, శివ నారాయణ, రవి, జోసెఫ్, చరణ్, యాదన్న, వెంకట స్వామి పాల్గొన్నారు.

## భారతీయ ఆధ్యాత్మికతకు యోగా కూడా ఒక చిహ్నం

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి తదితరులు

హైదరాబాద్, మే 21,ప్రభాతవార్త: భారతీయ ఆధ్యాత్మికతకు యోగాకూడా ఒక చిహ్నం అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈమేరకు ఆదివారం బర్కత్‌పురాలోని నగర బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నగర ముఖ్యనేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ 25రోజుల కౌంట్‌డౌన్‌లో భాగంగా పరేడ్‌గ్రౌండ్‌లో జరిగే యోగా కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. యోగాకు చరిత్రలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని ,భారతీయ ఆధ్యాత్మికతకు యోగా ఒక చిహ్నం అని కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రతినిత్యం యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందచ్చునని అందుకే ప్రతి ఒక్కరూ యోగాకు సమయం కేటాయించాలని సూచించారు. చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ యోగా నిత్యజీవితంలో భాగమైన వారు సంతోషంగా ,ఎటువంట అనారోగ్య సమస్యలు లేకుండా జీవిస్తున్నారని ఆయన తెలిపారు. హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు ఎన్.గౌతమ్‌రావు మాట్లాడుతూ యోగా గురించి సామాన్య ప్రజలకు కూడాఅవగాహన కల్పించి యోగాకు ఆకర్షితుల య్యేలా చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీమంత్రి మర్రి శశిధర్‌రెడ్డి, గద్వాల జిల్లా అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, మహంకాళీ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు శ్యామ్ సుందర్‌గౌడ్ పాల్గొన్నారు.




గచ్చిబౌలిలో ఆదివారం యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ క్యాంపస్‌లో జరిగిన రన్‌లో పాల్గొన్న ఔత్సాహికులు, (ఇన్‌సెట్‌లో) రన్‌ను ప్రారంభిస్తున్న తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) అంజనీకుమార్

## "బ్రహ్మణ సముదాయం" ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షులు గట్టు శ్రీనివాసాచార్యులు

**భాగ్యనగర అర్చక పురోహిత సంఘం పిలుపు**

హైదరాబాద్, మే 21,ప్రభాతవార్త: ఈనెల 31న కోకాపేట్ సమీపంలోని గోపనపల్లిలో 6ఎకరాలల్లో 12కోట్ల నిధులతో నిర్మించిన "బ్రాహ్మణ సముదాయం" ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భాగ్యనగర అర్చక పురోహిత సంఘం పిలుపునిచ్చింది. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ బ్రాహ్మణ సముదాయాన్ని నిర్మించి బ్రహ్మణ సమాజానికి అకింతం చేయబోతున్న సిఎం కెసిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఇప్పటివరకు బ్రాహ్మణులకు ఏప్రభుత్వం చేయలేని పనిని సిఎం కెసిఆర్ చేశాడన్నారు. ఈకార్యక్రమానికి వివిధ జిల్లాల నుంచి బ్రాహ్మణులు వేలాదిగా తరలివచ్చి విజయతవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సంఘం ప్రతినిధులు దోర్బల జగన్మోహనశర్మ, మెటుపల్లి లక్ష్మణమూర్తి, శివలింగేశ్వర శర్మ, మండవ మధుసూధన్‌శర్మ, శ్రీరామదాసు రిపుంజయ శర్మ, భార్గవాచార్యులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యంతోనే.. చెట్టు కూలి కారు ధ్వంసం


కూలిపోయిన చెట్టును పరిశీలిస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, మే 21 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్ డివిజన్‌లో అధికారుల నిర్లక్ష్యం వల్లనే చెట్టు కూలిపోయి కారుమీద పడటంతోనే ధ్వంసం అయిందని డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ తెలిపారు. నారాయణగూడ వైఎంసిఎ వద్ద ఒక చెట్టు ప్రమాదకర స్థితిలో ఉందని గత కొన్ని రోజుల క్రితం హార్టికల్చర్ అధికారులకు ఫోన్ చేసి, ఫోటోలు వాట్సఫ్ పెట్టి త్వరగా చెట్టును తొలగించాలని చెప్పడం జరిగిందని ఆమె తెలిపారు. ఎన్నిసార్లు ఫోన్ చేసినా అధికారులు పట్టించుకోలేదని ఆమె ఆరోపించారు. కాగా శనివారం అధికారులు భాస్కర్, ఫాయాజ్ ఆ చెట్టువద్దకు వచ్చి దీనిని తొలగించాలంటే పెద్ద ప్రోసిజర్ ఉంటుందని ఉన్నతాధికారులకు ఒక లేఖ ఇవ్వవలసి ఉంటుందని చెప్పి వెళ్ళిపోయారని ఆమె తెలిపారు. ఆదివారం నాడు చూస్తే చెట్టు కారుమీద పడి ధ్వంసం అయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఫిర్యాదు చేసినప్పుడే చెట్టును తొలగించి ఉంటే కారు ధ్వంసం అయ్యేదికాదన్నారు. అదృష్టవ శాత్తు చెట్టుకింద మనుషులు ఎవరు లేకపోవడం కొంతమేరకు మంచిదైందని, లేకపోతే ప్రమాదం జరిగి ఉండేదన్నారు.

## నేడు భాగ్యరెడ్డి వర్మ జయంతి సభ

సైఫాబాద్, మే 21 ప్రభాతవార్త: దళిత ఉద్యమ వైతాళికుడు, గొప్ప సంఘ సంస్కర్త శ్రీభాగ్యరెడ్డి వర్మ 135వ జయంతి సోమవారం సాయంత్రం సాయంత్రం రవీంద్రభారతిలో జరుగుతుందని ఉత్సవ నిర్వహణ కమిటి సహాయ కార్యదర్శి మాదరి శ్రీలతగౌతమ్, సభ్యుడు గనుమల జ్ఞానేశ్వర్ తెలిపారు. ఈ జయంతి సభలో ముఖ్య అతిధిగా సిఎం కెసిఆర్ పాల్గొంటారని, అలాగే కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేస్తారని, అతిధులుగా జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, విశిష్ట అతిధులుగా రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రాష్ట్ర శాసనసభ సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు కొప్పుల ఈశ్వర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొం టారని వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వర్మ సమాజానికి అందించిన విశేషమైన సేవలకు గుర్తింపుగా ఆయన విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పైన ప్రభుత్వం ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు సామర్థ్యాన్ని పెంచుకునేలా ప్రోత్సాహమివ్వాలి



జాతీయ సదస్సులో సామాజిక సంక్షేమ శాఖ మంత్రి గోయేల్ చేతుల మీదుగా ఆవార్డును అందుకుంటున్న మంతెన సూర్యనారాయణ కాశ్యప్ వర్మ

యూసుఫ్‌గూడ, మే 21, ప్రభాతవార్త : నలందా విద్యాసంస్థల డైరెక్టర్ మంతెన సూర్యనారాయణ కాశ్యప్ వర్మ నేషనల్ అచీవర్స్ రికగ్నైషన్ ఫోరమ్ (ఎన్ఏఆర్ఎఫ్) ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. దేశ రాజదాని డిల్లీలో ఇటీవల వ్యక్తిగత విజయాలు, మేధో శ్రేష్టత, జాతీయ అభివృద్ధి తదితర అంశాలపై నేషనల్ ఆచీవర్స్ రికగ్నైషన్ ఫారమ్ నిర్వహించిన జాతీయ సదస్సులో సూర్యనారాయణ కాశ్యప్ వర్మకు ఈ అవార్డును నిర్వాహకులు అందజేశారు. ఈ ఫారమ్ విజ్ఞానం శ్రేష్టత యొక్క భారతీయ విలువలలో లోతుగా పాతుకుపోయింది. వివిధ రంగాలలో గణనీయమైన కృషి, చేసిన అసాధారణ వ్యక్తులకు ఈ అవార్డును అందజేస్తుంటారు. ఈ నేపథ్యంలో ఎన్ఎఆర్ఎఫ్‌లో ప్రతిష్టాత్మకమైన నేషనల్ అచీవర్స్ అవార్డ్ ఫర్ ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అనే అంశంలో నాణ్యమైన విద్యను అందించడం, సమగ్రాభివృద్ధిని పెంపొందించడం, అదేవిధంగా విద్యార్థులు వారి పూర్తి సామర్థ్యాన్ని చేరుకునేలా ప్రేరేపించడంలో సూర్యనారాయణ కాశ్యప్‌వర్మ యొక్క అసాధారణ కృషితో పాటు, సమర్థవంతమైన నాయకత్వం, నిబద్ధతకు ఈ గుర్తింపు లభించింది. డిల్లీ లెజిస్లేటివ్ కౌన్సిల్ స్పీకర్ నావాస్ గోయెల్ డిల్లీ సామాజిక సంక్షేమ శాఖ మంత్రి చేతుల మీదుగా సూర్యనారాయణ ఈ ఆవారునడను అందుకున్నారు. జాతీయ స్థాయిలో సునీల్ నిర్వహించిన ఈసదస్సులో దేశవ్యాప్తంగా వివిధ రంగాల ప్రముఖులు పాల్గొనగా హైదరాబాద్ నలందా విద్యాసంస్థల డైరెక్టర్ మంతెన సూర్యనారాయణ కాశ్యప్ వర్మ ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ విభాగంలో ఈ అవార్డును అందుకోవడం నలంద విద్యాసంస్థలకే గాక, విద్యాసంస్థలన్నింటికీ స్ఫూర్తిదాయకంగా ఉందని ఈ సందర్భంగా పలువురు విద్యారంగ ప్రముఖులు పేర్కొంటున్నారు. ఈ మేరకు వెంగళరావునగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నలంద విద్యాసంస్థల చైర్మన్ మంతెన శ్రీనివాస రాజా మాట్లాడుతూ తమ విద్యాసంస్థ డైరెక్టర్ మంతెన సూర్యనారాయణ కాశ్యప్ వర్మ ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్‌లో ప్రతిష్టాత్మకమైన నేషనల్ అచీవర్స్ అవార్డును అందుకోవడం తమకు ఎంతో గర్వకారణమన్నారు. మున్ముందు సూర్యమరెన్నో విశేషమైన విజయాలను అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## యువత అంబేద్కర్ ఆలోచన విధానంతో పనిచేయాలి

కంటోన్మెంట్, మే 21 ప్రభాతవార్త: యువకులు భారతరత్న బాబాసాహెబ్ ఆలోచన విధానంలో పనిచేయడంతో పాటు బస్తీ అభివృద్ధికి పాటుపడాలని అంబేద్కర్ యువజన సంఘం సలహాదారులు ఇప్పల రాములు, గొట్టె రమేశ్‌లు తెలిపారు. ఆదివారం రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో యూత్ అసోసియేషన్ ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగాయి. ఎన్నికల రిటర్నింగ్ అధికారులు రాములు, గొట్లె రమేశ్, తాళ్లపల్లి రామక్రిష్ణ, సుంచు రత్నకుమార్, లింగం, పరశరాములుల పర్య వేక్షణలో ఎన్నికలు జరిగాయి. అధ్యక్ష పదవికి కంసాని బాబు, పాను గంటి నర్సింగ్, కొంకటి బాబు, ఉపాధ్యక్ష పదవికి రాపర్తి శివకుమార్ (జూలు), గుర్రం అశోక్, ఆర్గనైజింగ్ కార్యదర్శిలుగా సుంచు క్రాంతికుమార్, గొట్టె రఘు, శివకుమార్‌లు పోటీ పడగా కంసాని బాబు,అధ్యక్షులుగా రాపర్తి శివకుమార్, ఉపాధ్యక్షులు గా, ఆర్గనైజింగ్ కార్యదర్శిలుగా సుంచు క్రాంతికుమార్‌లు గెలు పొందారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా దుద్దెడ ఆశీర్వాదం, సంయుక్త కార్యదర్శి మోతె ప్రశాంత్, కోశాధికారిగా మన్నె రవికుమార్‌లు ఎన్నికైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రమేశ్ ప్రకటించారు.

## ఉచితంగా వైద్యం అందించడం అనితరసాధ్యం


నాగేశ్వరరావుకు రెండు ప్రపంచ రికార్డులను అందజేస్తున్న చెల్లప్ప, సతీష్‌చంద్ర

రవీంద్రభారతి, మే 21 ప్రభాతవార్త : ప్రజాసేవలో నిరంతర, నిర్విరామ సేవలందిస్తూ ప్రముఖంగా తన వైద్యవృత్తి ద్వారా ప్రజారోగ్యం కాపాడుతున్న ప్రముఖ దంతవైద్యుడు డా. ఓ.నాగేశ్వరరావు నిజంగా ఒక కారణజన్ముడేనని సమైక్య ఏపి రాష్ట్ర పూర్వ అదనపు ప్రధాన కార్యదర్శి డా. ఎస్.చెల్లప్ప ప్రశంసించారు. అంతేకాక నేటి సమాజానికి ఎంతో దగ్గరైన యుట్యూబ్‌లో చానల్‌ను ప్రారంభించి అందులో 1008లకుపైగా వీడియోలను అప్‌లోడ్‌చేసి ప్రజలందరికి ఉచితంగా వైద్యం అందించడం అనితరసాధ్యం హర్షదాయకమని అభినందిస్తూ ప్రపంచ రికార్డులతో సత్కరించడం ఎంతో సబబుగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, ఆదర్శ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ఆదివారం రాత్రి జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో డా. రావుస్ డెంటల్ (తెలుగు) యుట్యూబ్ ఛానల్‌లో 1008 వీడియోలను విజయవంతంగా అప్‌లోడ్ చేసినందుకుగాను ప్రముఖ దంతవైద్యుడు, డా. ఓ.ఎన్.రావు చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ డా. ఓ.నాగేశ్వరరావును ఇంటర్నేషనల్ వండర్‌బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్‌గౌడ్, ఇంటర్నేషనల్ జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ తెలంగాణ చీఫ్ కోఆర్డినేటర్ డా. ఎం.విజయలక్ష్మిలు నమోదు చేసిన రికార్డులను అందించారు.


తుకారాంగేట్ ఇన్‌స్పెక్టర్ సన్మానిస్తున్న అడ్డగుట్ట బిజెపి నేతలు రాజు గౌడ్,హాంసరాజ్ తదితరులు

## కెసిఆర్ పథకాలు దేశంలోనే ఆదర్శం : గజ్జెల నాగేశ్


5వ వార్డు గాంధీ నగర్ బస్తీ బాటలో ప్రజా సమస్యలు తెలు సుకుంటున్న గజ్జెల నాగేశ్ తదితరులు

కంటోన్మెంట్,మే 21 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్య మంత్రి కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ గజ్జెల నాగేశ్ తెలిపారు. ఆదివారం కంటోన్మెంట్ 5వ వార్డు గాంధీ నగర్‌లో నిర్వహించిన బస్తీ బాట కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. బస్తీలో ఇంటింటికి తిరుగుతూ అప్యాయంగా పలకరిస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ పెద్దలు గంట రాజు, లింగయ్య, గుమ్మడి యాదగిరి, అశోక్, సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు రావుల సతీష్, నిత్య, నాగేశ్ యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అడ్డగుట్ట డివిజన్ అభివృద్ధికి నిరంతరం కృషి : కార్పొరేటర్ లింగాని


అడ్డగుట్టలో రూ.10లక్షల వ్యయంతో డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్న తదితరులు

అడ్డగుట్ట, మే 21 ప్రభాతవార్త: అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ సహాయ సహకారాలతో దశల వారిగా అబివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. అడ్డగుట్ట ఏ-సెక్షన్‌లోని జిఎం. అంజయ్య వెనుక భాగంలో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సివరేజ్ పైప్‌లైన్ నిర్మాణం పనులను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, జలమండలి డిజిఎం.క్రిష్ణ, బిఆర్ఎస్ నాయకులు నక్క మధు, పెండెం మనోహర్, సత్తయ్య గౌడ్, వసంత, పొన్నాల రాజు, ప్రవీణ్, మల్లేశ్, గౌస్, మహ్మద్, నర్సింగ్, ఇస్మయిల్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఓయు ఇన్స్‌పెక్టర్‌కు సన్మానం



ఇన్స్‌పెక్టర్ రమేష్ నాయక్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న గండి కోట ఆనంద్‌కుమార్

తార్నాక, మే 21 ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీ ఇన్స్‌పెక్టర్ ఎల్. రమేష్ నాయక్ స్థానిక మాణికేశ్వరీగన్ బస్తీవాసులు సీనియర్ నాయకులు గండికోట ఆనంద్ కుమార్ పుష్పగుచ్ఛాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గండికోట ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ సుదీర్ఘంగా పనిచేసిన ఇన్స్‌పెక్టర్ రమేష్ నాయక్ ప్రజలతో మమేకమై వారి కష్టాలను చట్టపరిధిలో పరిష్కరించేవారని అందరితో స్నేహంగా ఉండేవారని గుర్తు చేశారు. బస్తీలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా శాంతి భద్రతల పరి రక్షణకు నిరంతరం చర్యలు తీసుకునేవారని కొనియాడారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతకు మాతృవియోగం

చిక్కడపల్లి, మే 21 ప్రభాతవార్త: ముషీరాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నేత రూపుల జయదేవ్‌కి మాతృవియోగం జరిగింది. జయదేవ్ మాతృమూర్తి రూపుల శాంతమ్మ(94) శనివారం రాత్రి మరణించారు. ఆమె మరణవార్తను తెలుసుకున్న వెంటనే ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, రామ్‌నగర్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి, నగర బిఆర్ఎస్ నేత ఎం.ఎన్.శ్రీనివాసరావు, యువనేత ముఠాజైసింహా, పార్టీ నేతలు సిరిగిరి శ్యామ్, సిరిగిరి కిరణ్, ఆర్.వివేక్, సిపిఐ ముషీరాబాద్ నియోజకవర్గం కార్యదర్శి బి.వెంకటస్వామిగౌడ్ తదితరులు శాంతమ్మ మృతదేహాన్ని సందర్శించి జయదేవ్‌ను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కాగా కుటుంబ సభ్యుల అశృనయనాల మధ్య అంబర్‌పేట స్మశానవాటికలో అంత్యక్రియలు జరిగాయి. స్థానిక నాయకులు, పెద్దలు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మారావునగర్ బస్తీ సమస్యలు త్వరలో పరిష్కారం


పద్మారావునగర్‌లో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న బీఆర్ఎస్ నేతలు

సికింద్రాబాద్, మే 21 ప్రభాతవార్త : బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలోనే పరిష్కరించనున్నట్లు బీఆర్ఎస్ పద్మారావు నగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్ తెలిపారు. బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని పద్మారావునగర్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు పద్మారావునగర్‌లో బీఆర్ఎస్ నేతలు పర్యటించి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి పవన్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ దృష్టికి తీసుకువెళతామని తెలిపారు. త్వరలోనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోబడతాయని చెప్పారు. ఈ కార్యాక్రమంలో నేతలు వెంకటేషన్ రాజు, శ్రీకాంత్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, హరిచారి, సాయి, తిరుపతి, నరసింహా, దుర్గా, అరుణ, శ్యామ్ ఇతర నేతలు పాల్గొన్నారు.


బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి బండిరమేష్‌ను కలిసిన సి.హెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్

## అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు

బేగంబజార్,మే21ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్ర అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆదివారం బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈకార్యక్రమంలో నాంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు ప్రదీప్‌అగర్వాల్,సంజయ్, మురళీ, నరేందర్, ఖలీం, నహీం, మాజీద్ పాల్గొన్నారు.


భజరంగ్‌సేనా ఆధ్వర్యంలో కోఠి ఆంధ్రాబ్యాంకు చౌరస్తా వద్ద పాదచారులకు మజ్జిగా అందచేస్తున్న అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

## మత్స్య పారిశ్రామిక సహకార ఫెడరేషన్ పదవి గంగపుత్రులకే ఇవ్వాలి

### గంగపుత్ర చైతన్య సమితి డిమాండ్


ప్రెస్‌క్లబ్‌లో అభివాదం చేస్తున్న వివిధ గంగపుత్ర సంఘాల నాయకులు

హైదరాబాద్, మే 21,ప్రభాతవార్త: మత్స్యపారిశ్రామిక సహకార ఫెడరేషన్ పదవిని గంగపుత్రులకే ఇవ్వాలని గంగపుత్ర చైతన్య సమితి డిమాండ్ చేసింది. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైతన్య సమితి అధ్యక్షులు మంగినపల్లి శంకర్ గంగపుత్ర, తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం అధ్యక్షులు గడవ శ్రీహరిగంగపుత్ర, తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షులు మెట్టు ధన్‌రాజ్ గంగపుత్ర తదితరులు హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గత ఏడుసంవత్సరాల నుంచి గంగపుత్రుల కులవృత్తిని విధ్వంసం చేస్తుండటంతో అణచివేత, వివక్షత కారణాలతో బిసిలుగా విలువలను కోల్పతున్నామన్నారు. సనాతనంగా చేపల వేట కులవృత్తిగా గల బెస్త, గూండ్ల గంగపుత్రులంతా మత్స్యకారులుగా తరతరాల నుంచి చేపలవేట అమ్మకం వంటివి కొనసాగిస్తున్నామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వచ్చిన సొసైటీ చట్టాల ప్రకారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలను ఏర్పాటు చేసుకుని, చెరువులు నిండినా..నిండకపోయినా ప్రభుత్వానికి శిస్తు కడుతూ ఆత్మగౌరవంతో జీవనం సాగించేవాళ్లమన్నారు. అయితే తెలంగాణ వచ్చిన తర్వాత గంగపుత్రుల కులవృత్తి విధ్వంసం చేయడంలో భాగంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వారిని గంగపుత్రుల కులవృత్తిని దోపిడీ చేయించేందుకు జీవో 6.2016 తీసుకువచ్చి అక్రమంగా తమ సొసైటీలు ముదిరాజ్‌లను చేర్పించారన్నారు. దీంతో తమ వృత్తిని ముదిరాజ్ కులస్తులు కబ్జా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము మొదటి నుంచి వ్యతరేకిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఇటీవల చెరువులవద్దకు చేపలు పట్టడానికి వెళ్తున్న గంగపుత్రులపై ముదిరాజ్ కులస్తులు దాడులకు పాల్పడుతున్నారని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇటీవల మత్స్య ఫెడరేషన్ చైర్మన్‌గా కూడా ముదిరాజ్ కులస్తులకే కేటాయించి గంగపుత్రులకు తీరని అన్యాయం చేశారని ప్రభుత్వం స్పందించి గంగపుత్రులకే ఫెడరేషన్ పదవి ఇవ్వాలని లేకుంటే సామూహిక నిరాహారదీక్షకు దిగుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో గంగపుత్ర అభివృద్ధి సంస్థ అధ్యక్షులు గాలి సత్యనారాయణ, హైదరాబాద్ నగర గంగపుత్ర సంఘం చర్క సంగీత గంగపుత్ర, కైరంకొండ నర్సింగ్, పూస నర్సింహా, చంద్రప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## అఫ్జల్‌గంజ్ సిఐగా చిట్టి బుర్రా భాద్యతల స్వీకరణ



అఫ్జల్‌గంజ్, మే 21ప్రభాతవార్త: శాంతి భద్రతలను కాపాడేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చిట్టి బుర్రా కోరారు. ఇక్కడ సిఐగా కొనసాగిన ఎం.రవీందర్‌రెడ్డిని నగర పోలీసు కమీషనర్ సి.వి.ఆనంద్ బదిలీ చేశారు. మహంకాళి పోలీస్‌స్టేషన్ డిఐగా విధులు నిర్వహించిన చిట్టి బుర్రాను అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా నియమిస్తూ నగర పోలీసు కమీషనర్ సివి.ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. 2004 బ్యాచ్‌కు చెందిన చిట్టిబుర్రా అఫ్జల్‌గంజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పదవి భాద్యతలు చేపట్టారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. శాంతిభద్రతలను విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

## రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం

### పీసీసీ ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ ముదిరాజ్


నార్సింగి మున్సిపల్ కాంగ్రెస్ నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేస్తున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ ముదిరాజ్

నార్సింగి, మే 21 ప్రభాతవార్త : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామని పీసీసీ ప్రధాన కార్యదర్శి బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఆదివారం నార్సింగి మున్సిపల్ కాంగ్రెస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు క్యాతం అశోక్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా పెద్దపులి కిషన్, ఉపాధ్యక్షులుగా కట్ట అశోక్ కుమార్, మహ్మద్ అఫ్జల్ షరీఫ్, సూరప్ప, కార్యదర్శిగా మైలారం ప్రదీప్, కోశాధికారిగా సుబ్బ లక్ష్మణ్ సభ్యులుగా విజయ్‌బాబు, అమరేందర్‌రెడ్డి, యాదగిరి లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులందరికి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరు నూరైనా వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. కర్నాటక ఎన్నికలలో వలే తెలంగాణను సైతం హస్తగతం చేసుకొని తీరుతామని, తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ చాలా బలంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ యాదవ్, కృష్ణలు మాట్లాడుతూ పార్టీ పెద్దలు మాపై పూర్తి విశ్వాసం ఉంచి మాకీ బాధ్యతలు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఏ కార్యక్రమాన్ని ఆదేశించినా విజయవతం చేసి తీరుతామని, గడప గడపకు వెళ్లి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను వివరించి ప్రజలను చైతన్య పరుస్తామని స్పష్టం చేశారు. పార్టీని వీడిన నాయకులను మళ్లీ కాంగ్రెస్ గూటికి తీసుకువస్తామని, పార్టీని తిరుగులేని శక్తిగా మారుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి లంకల పాపిరెడ్డి, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా స్విమ్మింగ్ మాస్టర్స్ కమిటీ చైర్మన్‌గా చంద్రశేఖర్‌రెడ్డి


ఆల్ ఇండియా స్విమ్మింగ్ మాస్టర్స్ కమిటీ చైర్మన్‌గా ఎంపికైన పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న స్విమ్మింగ్ నాయకులు

నార్సింగి, మే 21 ప్రభాతవార్త : రంగారెడ్డి జిల్లా కోకాపేట్ గ్రామానికి చెందిన పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి ఆల్ ఇండియా స్విమ్మింగ్ మాస్టర్స్ కమిటీ నూతన చైర్మన్‌గా ఎంపికయ్యారు. ఆదివారం ఆయనకు స్విమ్మింగ్ ఫెడ్రేషన్ ఆఫ్ ఇండియా(ఎస్ఎఫ్ఐ) ప్రతినిధులు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ స్విమ్మింగ్ క్రీడలో భారత కీర్తి ప్రతిష్టలను పెంచేందుకు శక్తివంచన లేకుండా కష్ట పడుతానని స్పష్టం చేశారు. తాను సరదాగా స్విమ్మింగ్‌కు వెళ్లి, నిత్య సాధనతో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని త్రివర్ణపతాకాన్ని రెపరెపలాడించానని తెలిపారు. స్విమ్మింగ్‌లో నిష్ణాతులైన మాస్టర్ల ద్వారా మెరికల్లాంటి క్రీడాకారులను తయారు చేసేందుకు ప్రత్యేక ప్రణాలికతో ముందుకెళ్తామని వివరించారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలలో మన క్రీడాకారులు భారత్‌కు పసిడి పతకాలను తెచ్చే విధంగా కష్టపడుతామన్నారు. నాపై నమ్మకం ఉంచి భారత సిమ్మింగ్ ఫెడ్రేషన్ ఆఫ్ ఇండియా ఇచ్చిన బాధ్యతకు వందశాతం న్యాయం చేస్తానని చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. గండిపేట మండలం, రాజేంద్రనగర్ నియోజకవర్గం, రంగారెడ్డికి చెందిన రాజకీయ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. లేటు వయసులో స్విమ్మింగ్ పోటీలలో పాల్గొని పట్టుదలతో జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో పసిడి పతకాలు తీసుకు వచ్చి భారతదేశం కీర్తిని పెంచారని, ఆయన హయాంలో మరింత మంది స్విమ్మర్లు పసిడి పతకాలు సాధించాలని ఆశిస్తున్నామని నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ నాయి, రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మల్లేష్ ముదిరాజ్, గండిపేట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఆర్.నర్సిహ్మా, మణికొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి, సీనియర్ టీఆర్ఎస్ నేత నీలేష్ దూబె పేర్కొన్నారు.

## చిన్నారులను అభినందించిన కార్పొరేటర్


సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ కొంతం దీపిక

కంటోన్మెంట్, మే 21 ప్రభాతవార్త: వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని రెజిమెంటల్ బజార్‌లో అస్రయ్ బాలతేజస్సు సమ్మ ర్ క్యాంప్ ముగింపు వేడుకలకు మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక పాల్గొని సమ్మర్ క్యాంప్‌లో వారు నేర్చుకున్న విధి విధానాలను అడిగి తెలుసుకున్నారు. సమ్మర్ క్యాంప్‌లో పాల్గొ న్న చిన్నారులను అభినందిచారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొంతం నరేశ్, వీరవర్ధన్ గౌడ్ పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I ATHAR AHMED TAHER PATEL R/o.42-912, BAGH-E-HYDRI, MOULA ALI MALKAJGIRI, HYD-500040, T.S., Changed my Name as **ATHER AHMED** S/o.TAHER PATEL.

(Ro.No. 061645)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

**IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE .CITY CIVIL COURTS AT : HYDERABAD**
**O.S No. 5242 OF 2022**

BETWEEN:
U.Sai Kiran
...Plaintiff
AND
Bomma Reddy Surrender Kumar Reddy
To,
Bomma Reddy Surrender Kumar Reddy,S/o Satyanaryana Reddy Aged about: 45years, Occ: Business, Premises Bearing Municipal No: 2-4-775 , Goound Floor, Nimboliadda, Kachiguda, Hyderabad.
...Defendent

Please take notice that the above Plaintiff has filed suit for Ejectment and Recovery of Arrears of Rent against you are hereby directed by the Hon'ble court to appear before the court on **07-06-2023, at 10:30 am.** You are hereby required to attend the court on the said date either in person or through Advocate Failing which matter will be heard Exparte.

(By order of the Honble court)
**VINOD KUMAR MAROODI**
Advocate
R/o Door No: 1-1-296/2, IInd Floor,Street No: 1, Opp: Syndicate Bank,Ashok Nagar, Hyderabad – 500 020.

**IN THE COURT OF THE HON'BLE 1ST SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD**
**O.S.NO.159 OF 2023**

Between:
Bahunutula Ravinder Naidu, S/o Late Sri B.Chalapathi Rao, @ Sri B.Chalapathi Naidu, aged 69 years, Occ: Retired Employee, R/o. Plot No.339, Lane.12, Panchsheel Enclave, H.T.Road, Suchitra Junction, Secunderabad- 500 067, Medichal-Malkajgiri District.
... Plaintiff
AND
All Concerned and another
...Defendants
To
1. All Concerned
2. The Thasildar, Nampally Mandal, Hyderabad.
... Defendants

Please take Notice that the Plaintiff has filed above Suit to declare the Plaintiff as legal heir and successor to the estate of the deceased late B.Kamala Bai @ B.Kamala Bai W/o. late Chalapathi Rao @ Chalapathi Naidu in respect of House bearing Municipal No.4-7-331, on 145 sq yards situated at Esamia Bazar, Hyderabad- 500 027 bounded by **NORTH:** House belonging to Sher Singh, **SOUTH:** Lane, **EAST:** 27'ft Wide Road, **WEST:** House belonging to Shankuntala Devi. The Said OS is Posted to **20.06.2023** for your appearance. Therefore, if all concerned have any objection on the above subject shall appear before the Hon'ble Court either in person or through duly authorized Pleader on **20.06.2023 at 10.30 a.m.** to raise objection if any without fail as otherwise the case will be heard and decided on merits.

"BY ORDER OF THE COURT"
**Sd/- M/s.CH SRINIVAS, M.SEETHA DEVI**
Advocates
H.No.23-75, SBI Colony, Netaji Nagar, Gaddiannaram, Hyderabad-500 060.
Counsel for the Plaintiffs.
**Cell:7842446155.**

# రియల్టర్ల కబ్జాతో కనుమరుగవుతున్న మాసబ్‌చెరువు...

## అధికారుల నిర్లక్ష్యం.. కబ్జాకోరుల దాష్టీకం... చెరువును రెండుగా చీల్చుతున్న వైనం...

## యధేశ్చగా మట్టి డంపింగ్ చేస్తున్న పట్టించుకోని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు...

## దశాబ్దాలుగా మంచినీళ్లు అందించిన చెరువు.. నేడు కబ్జా కోరల్లో పడి చిద్రమవుతున్న వైనం...



మట్టి డంపింగ్ చేసి చెరువును రెండుగా చీల్చుతున్న వైనం..

**తుర్కయంజాల్, మే 21, ప్రభాతవార్త :** రాష్ట్రంలో భూ బకాసురుల దాహానికి హద్దే లేకుండా పోతుంది. చెరువులను కబ్జా చేస్తున్నారు. తాజాగా రంగారెడ్డి జిల్లాలోనే అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని తుర్కయంజాల్ మున్సిపాలిటీ మాసాబ్ చెరువును కబ్జా చేస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. స్థానికులు సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు అక్రమార్కులు భూ బకాసురులు ఎక్కడ పడితే అక్కడ వాలిపోతున్నారు. ఈ మధ్య కాలంలో చెరువులను కూడా కబ్జా చేసిన సందర్భాలు చాలానే ఉన్నాయి. తాజాగా తుర్కయంజాల్‌మున్సిపాలిటీలోని మాసాబ్‌చెరువును ఒకరిని చూసి మరొకరు కబ్జా చేస్తున్నారు. అధికారులకు తెలియజేస్తే నిమ్మకు నీరెత్తినట్టుగా చూసి ఉండిపోతున్నారు. ఈ తతంగం వెనుక ఎవరున్నారు... ఎవరు కబ్జా చేపిస్తున్నారనేది... త్వరలోనే బయటపడేటట్టు చేస్తామని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేస్తున్నారు. వందల ఏళ్లుగా పరిసర ప్రాంత ప్రజలకు వ్యవసాయం, మంచినీళ్లు అందించిన్న చెరువు.. నేడు రియల్టర్ల కబ్జాల కబంధ హస్తాలకింద పడి తూర్కయంజాల్ మాసబ్ చెరువు కనుమరుగయ్యే స్థితికి దుస్థితికి చేరుకుంది. ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యంతో 500 ఎకరాల్లో విస్తరించి ఉన్న మసాబ్ చెరువు రియల్టర్ల భూ దాహానికి ఇప్పటికే దాదాపు వంద ఎకరాలు కబ్జాకు గురైందని చెబుతున్న సంబంధిత అధికారులు.. మిగిలివున్న చెరువును కాపాడడంలో పూర్తిగా విఫలమవుతున్నారని స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నారు. గడిచిన నెల రోజులుగా చెరువును రెండు భాగాలుగా విభజించిన భూ మాయగాళ్లు ఒక పక్కన సాగర్‌హైవేకు అనుకోని 11 ఎకరాలకు ఫెన్సింగ్ వేసి నీటితో నిండు కుండలా ఉన్న చెరువును రాత్రికి రాత్రి వందల లారీల మట్టితో నింపుతూ కబ్జాకు పాల్పడుతున్నారు.. అడ్డుకుంటున్న స్థానికులపై ప్రయివేట్ గుండాలను పెట్టి వారిపై దాడులు చేయడానికి సైతం వెనుకాడడం లేదు.. ఇదే విషయమై స్థానిక అన్ని పార్టీల నాయకులు కొంతమంది తుర్కయంజాల్ కౌన్సిలర్లు, ప్రకృతి ప్రేమికులు కలిసి అఖిలపక్షంగా ఏర్పడి చెరువు కబ్జాను ప్రతి రోజు రాత్రిల్లు కాపలాగ ఉంటున్నారు. అయినా కబ్జాదారులు ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ చెరువును నలువైపులనుండి మట్టితో పెద్ద పెద్ద బండ రాళ్లతో పూడ్చివేస్తు చెరువు రెండుగా చీల్చి వేస్తున్నారు. ఈ విషయమై అఖిల పక్ష నేతలు.. జిల్లా జాయింట్ కలెక్టర్, ఇరిగేషన్ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే, ఎంపిలకు కలిసి వినతి పత్రాలు, ఫిర్యాదు చేసినప్పటికి.. కేవలం కోర్టు కేసు సాకు చూపిస్తున్న అధికారులు అందిన కాడికి దండుకొని కేసులో ఏముందో పరిశీలిచకుండానే చేతులు దులుపుంటున్నారని అఖిల పక్ష నాయకులు తీవ్రంగా మండి పడుతున్నారు. గడిచిన 15 రోజులుగా చెరువు పరిరక్షణకోసం పాటుపడుతుంటే అధికారులు కన్నెత్తి చూడకపోవడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మసాబ్ చెరువును కబ్జాదారుల కోరలనుండి కాపాడాలని ప్రజలు వేడుకుంటున్నారు. లేదంటే అఖిలపక్ష నాయకులు సాగర్ రహదారిపై నిరాహార దీక్ష చేస్తామని డిమాండ్ చేస్తున్నారు.

## డ్రైనేజీ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి : కార్పొరేటర్ పవన్‌కుమార్

**ఎల్.బి.నగర్, మే 21 ప్రభాతవార్త :** డ్రైనేజీ సమస్య తరచూ తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కొత్తపేటడివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ డిమాండ్ చేశారు. మారుతినగర్ జైన్‌మందిర్ డ్రైనేజ్‌లైన్‌ని ఆదివారం కార్పొరేటర్ పరిశీలించారు. చాలా రోజులుగా జైన్‌మందిర్ వెనకాల డ్రైనేజ్‌లైన్ లీకేజీఏర్పడి మురికి నీరు నిరంతరం పొంగుతుందని అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదుచేసిన పట్టించుకోవడంలేదని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి సమస్యను పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. అనంతరం జలమండలి అధికారులతో మాట్లాడి గల్ఫర్ ద్వారా మురికి నీరు తొలగించి, డ్రైనేజ్ లైన్ వెంటనే మార్చాలన్నారు. కాలనీవాసులు ఇబ్బందులు పడకుండా సమస్య మళ్లీ తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంచి రాజేష్, సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం కృషి చేయాలి: యెల్మేటి అమరేందర్‌రెడ్డి



రాజీవ్ గాంధీకి నివాళులర్పించిన టిపిసిసి కార్యదర్శి అమరేందర్‌రెడ్డి

**సరూర్‌నగర్ 21 ప్రభాతవార్త:** రాజీవ్ గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి యెల్మేటి అమరేందర్రెడ్డి పిలుపునిచ్చారు. మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని మల్లాపూర్ సర్కిల్ వద్ద ఆదివారం అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాజీవ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశం సాంకేతిక విప్లవం సాధించడానికి బాటలు వేసిన ఘనత రాజీవ్ గాంధీదేనని అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడేవిధంగా మన దేశం తయారు కావడానికి రాజీవే కారణమని తెలిపారు. రాజీవ్ స్ఫూర్తితో కాంగ్రెస్ ముందుకు వెళ్తున్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాకి ఈశ్వర్, అహ్మద్ బామ్, వంగేటి మధుసూదన్‌రెడ్డి, ఆంజనేయులు, రామస్వామి, నూన్యా నాయక్, తిమ్మని సుధాకర్, క్యారగారి సంజీవ, మల్లేష్, గోవర్ధన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**డిసిసి ఆధ్వర్యంలో...** మంద మల్లమ్మ చౌరస్తా సమీపంలోనున్న రంగారెడ్డి కాంగ్రెస్ కార్యాలయంలో స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి రాజీవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చల్లా బాల్‌రెడ్డి, సిద్దాల శ్రీశైలం, ఎరుకల వెంకటేశ్‌గౌడ్, కీసర యాదిరెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

**బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో...** బడంగ్‌పేట్‌లో ఆదివారం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబావి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్లు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, నేనావత్ బాలునాయక్, నాయకులు రాఘవేందర్‌రెడ్డి, అమృతానాయుడు, ఎర్ర జైహింద్, బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, గట్టు బాలకృష్ణ, సూర్ణగంటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో...** రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి సామ వరుణ్‌రెడ్డి ఆధ్వర్యంలో మంద మల్లమ్మ చౌరస్తాలో రాజీవ్ గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

## దేశాభివృద్ధి కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి రాజీవ్‌గాంధీ : జక్కిడి ప్రభాకర్‌రెడ్డి



ఎల్‌బినగర్ చౌరస్తాలో నివాళులర్పిస్తున్న జక్కిడి, నాయకులు

**మన్సూరాబాద్, మే 20 ప్రభాతవార్త:** మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా ఎల్‌బినగర్ చౌరస్తాలో రాజీవ్‌గాంధీ విగ్రహానికి ఎల్‌బినగర్ కాంగ్రెస్ ఇంచార్జీ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత కోసం సాంకేతికతను పరిచయం చేసి దేశాభివృద్ధి కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి గజ్జి భాస్కర్‌యాదవ్, సతీష్‌రెడ్డి, స్వామిగౌడ్, నరసింహారెడ్డి, భరత్‌యాదవ్, సుదాకర్, రాణి తదితరులు పాల్గొన్నారు.

## నిరు పేద యువతుల వివాహానికి ప్రభుత్వం చేయూత : ఎమ్మెల్యే బలాల



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల

**మలక్‌పేట, మే 21 ప్రభాతవార్త :** పేద యువతుల వివాహానికి ప్రభుత్వం చేయూత అందిస్తుందని, కళ్యాణలక్ష్మి, షాదిముబార్ పథకాలు అండగా ఉన్నాయని మలక్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని సుమారు 21 మంది లబ్దిదారుకలు షాదిముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. నియోజకవర్గంలోని ఫర్హత్ నగర్, ఉస్మాన్‌పురా, కట్టెలగూడ, చంచల్‌గూడ, షా కాలనీ, బాగే జహార ప్రాంతాలకు చెందిన 21 మంది లబ్దిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మహిళల వివాహానికి షాది ముబారక్, కళ్యాణలక్ష్మిపథకాలు ఎంతగానో లబ్ది చేకూరుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో చార్మినార్ మండల తహాశీల్దార్ జానకి, ఆర్‌ఐలు మహ్మద్ యూనస్, సాయికిరణ్, మహ్మద్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

## కోహెడ ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటుతో రైతులకు, నిరుద్యోగ యువతకు ఉపాధి

**తుర్కయంజాల్, మే 21, ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ అబ్దుల్లాపూర్‌మెట్ రైతుబంధు కో ఆర్డినేటర్ కందాల బలదేవరెడ్డి ఆదివారం కోహెడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోహెడ ఫ్రూట్ మార్కెట్ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతలో భాగంగా 350 కోట్ల నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ప్రభుత్వం నిధులను జారీ చేయడం సంతోషంగా ఉందని ఎన్నో సంవత్సరాలుగా ఇక్కడ రైతులు, రైతు కూలీలు, నిరుద్యోగ యువకులకు ఉపాధి, ప్రాంతాభివృద్ధికోసం ఈ మార్కెట్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మార్కెట్ కోసం నిధుల్ని మంజూరు చేయించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోహెడ మాజీ ఉప సర్పంచ్ కందాల బిందు రంగారెడ్డి, సామ శ్రీనివాస్‌రెడ్డి, మల్లేష్, బూర రమేష్, పల్లపు ఆంజనేయులు, నరేష్, సానం శివ, శంకర్‌గౌడ్, పల్లపు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తా : కార్పొరేటర్ లచ్చిరెడ్డి



ఫుట్ పాత్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

**వనస్థలిపురం, మే 21, ప్రభాతవార్త :** బియన్‌రెడ్డినగర్ డివిజన్ ఎస్‌కేడినగర్ చౌరస్తాలో నిర్మిస్తున్న ఫూట్‌పాత్ వల్ల వాహనదారులకు ఇబ్బందికరంగా ఉందని కాలనీవాసులు డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సమాచారం అందజేయడంతో కార్పొరేటర్ కాలనీవాసులతో కలిసి పనిని నిలిపివేయాలని సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని వెంటనే వాటిని పరిష్కరిస్తామన్నారు. ఎళ్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గాసాయినగర్ కాలనీ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, సెల్ఫ్‌ఫైనాన్స్ కాలనీ అధ్యక్షులు వెంకటరెడ్డి, యాదగిరిగౌడ్, గోపి, భాస్కర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, యాదయ్య గౌడ్, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద జంటలకు ఉచిత వివాహాలు : జగిని శ్రీనివాస్‌గుప్త

**మలక్‌పేట, మే 21 ప్రభాతవార్త:** నిరుపేద జంట పెళ్ళిని నలుగురు సమాజ సేవకులు కలసి ఎలాటి లోటు లేకుండా అంగరంగ వైభవంగా జరిపించారు. హైదరాబాద్, గోల్నాకకు చెందిన లావణ్య, రాజుల వివాహం చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో ఆదివారం నిర్వహించారు. పెద్ద మనసుతో త్యాగరాయ గానసభ అధ్యక్షులు జనార్దన్ మూర్తి వివాహం కోసం హాల్ ను ఉచితంగా అందజేశారు. త్యాగరాయ గానసభ జాయింట్ సెక్రటరీ, హైదరాబాద్ వాకర్స్ క్లబ్ గవర్నర్ టి.చక్రపాణి, గ్రేటర్ దిల్‌సుఖ్‌నగర్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు జగిని శ్రీనివాస్ గుప్త, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నాగమల్ల అనిల్‌కుమార్‌లు పుస్తె మట్టెలు, పట్టు బట్టలు అందజేసి, వివాహ, భోజన, పురోహిత ఖర్చులు భరించి దగ్గరుండి పెళ్లి జరిపించారు. ఈ సందర్భంగా జగిని శ్రీనివాస్ మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా తాము నిరుపేద జంటలకు ఉచితంగా వివాహాలు చేస్తున్నామని తెలిపారు. కుల, మతాలకు అతీతంగా నిరుపేద జంటలు మమ్ములను సంప్రదిస్తే తాము దగ్గరుండి పెళ్లి జరుపుతామని తెలిపారు. పెళ్ళికి సహకరించిన జనార్దన్ మూర్తి, చక్రపాణి, జగిని శ్రీనివాస్, అనిల్‌కుమార్‌లకు పెళ్లి కూతురు లావణ్య, పెళ్లి కుమారుడు రాజు, వారి కుటుంబ సబ్యులు కృతజ్ఞతలు తెలిపారు

# సమస్యల పరిష్కారం కోసమే బస్తీ నిద్ర : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



బస్తీ నిద్రలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



బస్తీవాసులతో మమేకమై సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

**హయత్‌నగర్, మే 21 ప్రభాతవార్త:** సమస్యలు తెలుసుకుంటూ... వాటి పరిష్కారం కోసం అధికారులకు ఆదేశాలిస్తూ ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వీరన్నగుట్టలో రెండోరోజు పాదయాత్ర కొనసాగించారు. శనివారం రాత్రి వీరన్నగుట్టలో బసీనిద్రను కొనసాగించిన ఎమ్మెల్యే ఆదివారం ఉదయం 5 గంటల నుంచే తిరిగి బస్తీలో పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీవాసులు చెప్పిన సమస్యలను పరిష్కరించేలా అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలిచ్చారు. శనివారం బస్తీలో స్ట్రీట్ లైట్లు, కరెంటు స్థంభాలు ఏర్పాటు చేయాలన్న బస్తీవాసుల విన్నపంపై ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులు వెంటనే సమస్యలను పరిష్కరించారు. దీంతో కాలనీవాసులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇతర దీర్ఘ కాలిక సమస్యలను సైతం వెనువెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వారికి హామీనిచ్చారు. ఈమేరకు సాధ్యమయినంత త్వరలో డీపీఆర్ సిద్ధంచేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పూర్తిచేసి కాలనీలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.

## మంత్రి సబితారెడ్డి చొరవతో సిసి, బిటి రోడ్లకు రూ.43.58 కోట్లు మంజూరు

**సరూర్‌నగర్ 21 ప్రభాతవార్త:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చొరవతో మహేశ్వరం నియోజకవర్గంలోని పట్టణ ప్రాంతాలలో సిసి, బిటి రోడ్ల నిర్మాణాలకు రూ.43.58 కోట్లు మంజూరయ్యాయి. మంత్రి కృషి వల్ల హెచ్ఎండిఎ నిధులు మంజూరు చేసింది. ఇందులో భాగంగా మీర్‌పేట్ కార్పొరేషన్‌లో 62 పనులకు రూ.17.68 కోట్లు, జల్‌పల్లి మున్సిపాలిటీలో 56 పనులకు 22.40 కోట్లు, తుక్కుగూడ మున్సిపాలిటీలో 14 పనులకు రూ.3.50కోట్లు కేటాయించారు. ఈ నిధులతో సదరు కార్పొరేషన్, మున్సిపాలిటీల్లో అవసరమైన చోట్ల సిసి, బిటి రోడ్లను ఏర్పాటు చేయడంతో పాటు పలుచోట్ల రోడ్లవిస్తరణ, అభివృద్ధిపనులు చేపడతారు. నిధుల మంజూరు సందర్భంగా మంత్రి సబితారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి దశల వారీగా జరుగుతున్నదని తెలిపారు. పెద్ద ఎత్తున నియోజకవర్గానికి నిధులు మంజూరు చేసినందుకు ఆమె సిఎం కెసిఆర్, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## కులవృత్తుల వారి అభివృద్ధి కోసం ఆర్థిక సహాయం పట్ల హర్షం

**ఎల్.బి.నగర్, మే 21 ప్రభాతవార్త :** కులవృత్తులపై ఆధారపడిన వారి అభివృద్ధి కోసం లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించేందుకు బీసీ సబ్‌కమిటీని ఏర్పాటు చేసేందుకు కాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నిర్ణయం తీసుకోవడంపై తెలంగాణ రాష్ట్ర చేతి వృత్తి సంఘాల రాష్ట్ర సబ్ కమిటి సభ్యులు బొడ్డుపల్లి కృష్ణ హర్షం వ్యక్తం చేసారు. కులవృత్తులపై ఆధారపడి జీవించే వారి సంఖ్య లక్షలకుపైగా ఉన్నారని, కావలసినంత పెట్టుబడులులేక, కుల వృత్తిని వదలుకోలేక, కొత్త మార్గం పట్టలేక లక్షలాది మంది జీవచ్ఛవాలుగా కాలం వెళ్లదీస్తున్నారని రూ.5లక్షలు ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేసారు. దేశానికి వెన్నెముకైనా రైతులు, కులవృత్తి పనివారు ఒకరి మీద ఒకరు అదార పడి జీవిస్తుంటారని ప్రభుత్వం ఈ విషయం గుర్తించి కులగణన సర్వే చేపట్టి జనాభా ప్రాతిపదికన కుల వృత్తి దారులకు సామజిక రక్షణ, సంక్షేమం అభివృద్ధికి నిధులు కేటాయించాలని కృష్ణ కోరారు.

## సాంకేతిక విప్లవం సాధించిన రాజీవ్ : చిలుక



రాజీవ్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఉపేందర్‌రెడ్డి తదితరులు

**ఎల్.బి.నగర్, మే 21 ప్రభాతవార్త :** మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ భారత దేశంలో సాంకేతిక విప్లవాన్ని సాధించారని యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్‌నగర్‌లోని రాజీవ్‌గాంధీ చౌరస్తా, వాసవికాలనీలో ఆదివారం రాజీవ్ గాంధీవర్ధంతి సందర్భంగా రాజీవ్ విగ్రహాలకు పూలమాలాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక విప్లవం ద్వారా భారతదేశాన్ని, ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా పునాదులు వేసిన రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. రాజీవ్‌గాంధీ ఆశయ సాధన కోసం యువత ముందుకు సాగాలని కోరారు. ఆర్కేపురం డివిజన్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత అధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్‌రావ్, గట్ల రవీంద్ర, తలాటి రమేష్‌నేత, రాజునాయక్, కళ్యాణ్, ప్రేమ్‌నాయక్, జెల్లా జగన్నాథం, సలీం, భాస్కర్‌నాయక్, నగేష్‌నేత, అనుదీప్, రవినాయక్, విజయ్, కాళిదాస్, సంతోష్, అనిల్, తాజుద్దిన్, పింటు, హరిబాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సాధ్యమైనంత మేర త్వరగా సమస్యలను పరిష్కరిస్తా : కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

**హయత్‌నగర్, మే 21 ప్రభాతవార్త:** సమస్యల తీవ్రతను బట్టి నిధులను కేటాయించి వాటిపరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని వెంకటాద్రినగర్, తిరుమలకాలనీల్లో ఆయన ఆదివారంఉదయం మార్నింగ్‌వాక్ ద్వారా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థ, తాగు నీటి ఇబ్బందులున్నాయని కాలనీవాసులు కార్పొరేటర్‌కు వివరించారు. దీనిపై ఆయన స్పందిస్తూ సాధ్యమయినంత త్వరగా సమస్యలను పరిష్కరించి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.

## ధ్యానం, యోగాతో చక్కటి ఆరోగ్యం



భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఆనంద్‌రాజేంద్రన్‌జీ, శ్రీనివాస్‌జీలు

**మలక్‌పేట, మే 21 ప్రభాతవార్త:** ధ్యానం, యోగాతో చక్కటి ఆరోగ్యం చేకూరుతుందని ప్రముఖ అంతర్జాతీయ యోగా గురువులు ఆనంద్‌రాజేంద్రన్‌జీ, శ్రీనివాస్‌జీలు పేర్కొన్నారు. మలక్‌పేట ఎస్ఎస్ గార్డెన్స్‌లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో దివ్య సమాజ్ నిర్మాణ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్మాన్యూనత భావాన్ని విడిచిపెట్టి ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఫెయిల్ అవుతామనే భయాందోళనలను మనస్సులో పెట్టుకోవద్దని సూచించారు. ప్రతిఒక్కరూ యోగా, ధ్యానం సాధన చేయాలని తద్వారా మనస్సుపై నిగ్రహంతోపాటు శారీరక, మానసిక ఆరోగ్యం మన స్వంతమవుతుందన్నారు. ఎబిసి సభ్యులు దదువై రాధాకృష్ణ మాట్లాడుతూ 3 రోజులపాటు ఈ శిబిరం కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుండి వందలాది మంది ఈ కార్యక్రమానికి విచ్చేసారన్నారు. కార్యక్రమంలో దదువై శిల్ప, వాణిబాల, సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెర సంఘం భవనానికి స్థలం కేటాయించాలని మంత్రి సబితారెడ్డికి వినతి



మంత్రిని కలిసిన వడ్డెర సంఘం నాయకులు

**సరూర్‌నగర్ 21 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలో వెనుకబడి ఉన్న వడ్డెరుల కోసం సంక్షేమ సంఘం భవనానికి (కమ్యూనిటీ హాల్)కు ప్రభుత్వ భూమిని కేటాయించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు, సంఘం నాయకుడు, మీర్‌పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్ వేముల నర్సింహులు కోరారు. ఈ మేరకు వారు సంఘం నాయకులు, పలువురు కులస్తులతో కలిసి మంత్రి వద్దకు తరలివెళ్ళి విజ్ఞప్తి చేశారు. అదే విధంగా వడ్డెరుల సమస్యలను మంత్రికి వివరించారు. ఈ మేరకు స్పందించిన మంత్రి వడ్డెర సంఘానికి త్వరలో స్థలం కేటాయిస్తామని హామీనిచ్చినట్లు వేముల నర్సింహ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వరికుప్పల శ్రీశైలం, పల్లపు అశోక్, మంజుల నాగేశ్, వరికుప్పల వెంకటేశ్, పల్లపు శంకర్, దేరంగుల నర్సింహులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## తిరుమలనగర్‌లో వీధి దీపాల ఏర్పాటుకు రాఘవేందర్‌రెడ్డి నగదు అందజేత

**సరూర్‌నగర్ 21 ప్రభాతవార్త:** భారతరత్న స్వర్గీయ రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా ఆదివారం విద్యుత్ వీధి దీపాల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని 26వ డివిజన్‌లోని తిరుమలనగర్‌కాలనీలో రోడ్ నెంబర్ 3,4లలో మహేశ్వరం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి వీధిదీపాల ఏర్పాటు కోసం రూ.15 వేల విరాళాన్ని వీధిదీపాల కోసం కాలనీవాసులకు అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరపున సేవా కార్యక్రమాలను స్వంత ఖర్చుతో చేస్తున్నానని తెలిపారు.

## సాయిసామ్రాట్ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని మంత్రి సబితారెడ్డికి విజ్ఞప్తి


**సరూర్‌నగర్ 21 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 16వ డివిజన్ సాయిసామ్రాట్ కాలనీ డ్రైనేజీ ఔట్‌లెట్ సమస్యలను పరిష్కరించాలని ఆదివారం స్థానిక కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, స్థానికులు మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కోరారు. ఈ మేరకు వారు డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, స్థానిక కార్పొరేటర్‌తో కలిసి వినతి పత్రం సమర్పించారు. డ్రైనేజీ సమస్యలపై స్పందించిన మంత్రి త్వరలో సమస్య శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు.

## రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా మదన్‌మోహన్‌రెడ్డి




మదన్‌మోహన్‌రెడ్డికి నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

**ఎల్.బి.నగర్, మే 21 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ అధ్యక్షునిగా సురకంటి మదన్‌మోహన్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జనరల్‌బాడీ సమావేశంలో 2023-27 వరకు ఎగ్జిక్యూటివ్‌కమిటీని ఎన్నుకున్నారు. సీనియర్ వైస్‌ప్రెసిడెంట్‌గా టంగుటూరి నాగరాజు, వైస్‌ప్రెసిడెంట్‌గా రవి, ఎడ్ల శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా గుణమోని సత్తయ్య, జాయింట్ సెక్రటరీలుగా కొమిరెడ్డి మహేందర్‌రెడ్డి, నవీన్ కుమార్, నరేష్, ట్రెజరర్‌గా వట్టి శీను, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వి.రాజు, శ్రీకాంత్, శ్రీనివాస్, లింగస్వామి, సూర్యప్రకాష్, శ్రీకాంత్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ రోలర్ స్కేటింగ్ క్రీడ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఉంటాయని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కమిటీ నియామకానికి ఎలక్షన్ అధికారిగా ధారావత్ రవి, అబ్జర్వర్లుగా రంగారెడ్డి జిల్లా ఒలంపిక్ ఏం రవికుమార్, రంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ అథారిటీ కే.యాదయ్య, తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఎం.కృష్ణమూర్తిలు ఉన్నారు.




వనస్థలిపురం సచివాలయనగర్‌లోని ఇందిరాగాంధీ ఇండోర్ బ్యాడ్మింటన్ స్టేడియంలో శ్రీరామ్ చిట్స్ సంతోష్‌నగర్ బ్రాంచ్ మేనేజర్ రామ్‌గౌడ్ అధ్వర్యంలో ఆదివారం జరిగిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా డిసి దివాకర్ అల్వాల మధుకర్‌గౌడ్, పవన్, పురుషోత్తం రెడ్డి సుబ్రహ్మణ్యం, రాజ్‌కిరణ్, రమేష్‌లతో కలిసి విజేతలు అశోక్, లక్ష్మణ్‌లకు బహుమతులు అందజేసారు. (ప్రభాతవార్త, వనస్థలిపురం)